

# కడుపుతీపి

**రంగధామ్**

ప్రసూనకు ఉద్యోగం అయినట్లు కాగితం వచ్చింది ఆ రోజే. తనతల్లి రత్నం పద్దెనిమిదేళ్ళుగా చేసిన కృషికి ఫలితమే అది అనుకుంది, గతాన్ని గుర్తుకు తెచ్చుకుంటూ కిటికీదగ్గర కూర్చుని చెమ్మగిల్లిన కళ్ళతో అవతల పెరట్లో నూతినీళ్ళు తోడుతూన్న తల్లినిచూస్తూ ప్రసూన. తను సంపాదన ప్రారంభించగానే తల్లిని సుఖపెట్టాలి తన తల్లి తనకొకవరం! ప్రపంచంలో డబ్బుకు దొరకనిదల్లా ఒక్క కన్నతల్లిమాత్రమే. అందులోనూ తన తల్లిలాటి తల్లులెందరుంటారు? తనకోసం ఎంతత్యాగం చేసింది.

ఒకప్పుడు రత్నం భాగ్యవంతుల ఇంటి కోడలే. కాని భర్త ఆమెను పరిత్యజించాడు. ఏడాది బిడ్డ ప్రసూనను చంకను వేసుకుని బయటికి వచ్చేసింది. ఆ రోజు నుండి ఆ యింటా, ఆ యింటా పని చేసుకుంటూ కూతుర్ని పెంచింది. రాత్రింబగళ్ళు తను ఇతరుల ఇళ్ళల్లో చేసిన చాకిరీ అంతా తన కూతురిమొహం చూడగానే మర్చిపోయేది. 'అమ్మా!' అన్న మధురమైనపిలుపు తనచెవిని పడగానే, గంతులువేసే హృదయంతో కూతుర్నెత్తుకుని ముద్దాడడంలో తన కష్టాలు విస్మరించేది. తన బిడ్డనవ్వు మొహంలో కోటిస్వర్గాలు కన్పించేవి రత్నానికి. ప్రసూనకు చిన్నవయస్సులో, రత్నం తను పనిపాటలకు ఎక్కడికి వెళ్ళినా తనతోబాటు ప్రసూనను కూడా తీసుకువెళ్ళేది. ప్రసూన పెరిగినకొద్దీ దానిని స్కూలుకు పంపి తను పనికి పోయేది. స్కూలునుండి తిరిగివచ్చి, పిల్ల తన కంటబడేవరకూ రత్నం హృదయం ఎలాగోవుండేది. ఎండిపోయిన నదిలోకి తిరిగి నీరు వచ్చినట్లు, కూతురు స్కూలునుంచి తిరిగి వచ్చి తనకు కన్పించగానే రత్నంలో తృప్తి ప్రతిఫలించేది. ఆమె నల్లని మొహంలోకి కాంతి వచ్చేది.

తనతల్లి తనగురించి పడిన కష్టాలు ప్రసూన చూస్తూనేవుంది. అమ్మ ఎంత మంచిది!' అనుకుంటూండేది. తల్లీ కూతురూ ఏలూరులో ఊరిచివర ఒక చిన్నగది అద్దెకు తీసుకుని కాలక్షేపం చేస్తున్నారు. ప్రసూనకు గతం గుర్తుకు వచ్చినప్పుడల్లా, తండ్రీ, నాయనమ్మా గుర్తుకువస్తారు. వాళ్ళను తను ఎరుగదు. అయినా వాళ్ళంత దుర్మార్గులు ప్రపంచంలో ఉండరనిపిస్తుంది. తన తల్లిని నానా హింసలూ పెట్టారు, నిరాధారను చేసి వెళ్ళగొట్టారు.

'ఏమిటే అలా పరధ్యానంగా కూచుండిపోయావు?' అని తల్లి అనడంతో ప్రసూన ఉలిక్కిపడి, 'ఏమీ లేదమ్మా' అంటూ లేచింది తల్లికి వంటలో సాయం చేద్దామని. కూతురు ఉద్దేశాన్ని గమ

వించి, తనలో తను నవ్వుకుని రత్నం, 'నువ్వేమీ చెయ్యనక్కర్లేదు తల్లీ. ఆ ఉద్యోగపు కాగితం తీసికెళ్ళి మామయ్యగారికి చూపించిరా వాళ్ళు ఎంతో సంతోషిస్తారు' అని తను బిందె దింపుకుని, పొయ్యివద్దకు వెళ్ళింది.

'అలాగేనమ్మా' అంటూ ప్రసూన బయటికి వెళ్ళింది. రత్నం ఎవరింట్లో పనిచేస్తోందో ఆ దయామయులకు ఈ వార్త తెలియజెయ్యడానికి.

బయట సూర్యభగవానుడు అస్తమించబోతున్నాడు. రత్నం వున్న గదికి చిన్న పెరడు వుంది. అందులో ప్రసూన చిన్న చిన్న చామంతి మొక్కల్ని నాటింది. ఆ మొక్కల్లోంచి విరిసీ విరియని మొగ్గలెన్నో బయల్దేరాయి. ఆ ప్రశాంతసంధ్యా సమయంయొక్క నిశ్చల వాతావరణంలో అవి ప్రకృతి చిరునవ్వులా కన్పించాయి, రత్నానికి.

పొయ్యిదగ్గర కూచుని మెల్లిగా వంట చేస్తున్న రత్నం మనస్సులో వివిధరకాలైన ఆలోచనలు కదలసాగాయి. అవి ఒక్కొక్కప్పుడు పొయ్యిలోని మంటల్లా పైకి ఎగురుతూంటాయి మరొక్కప్పుడు ఆ మంటలు తగ్గినట్లే తగ్గిపోతూంటాయి.

అవి ఆలోచన లనడంకన్నా భవిష్యత్తు గురించి కలలనవచ్చు. అంతా కూతురి గురించే. 'రేపు వుద్యోగంలో చేరిన తరువాత కూతురి జీవితం ఎలాగుంటుంది?' అని. స్కూలుఫైనలుపాసయి, ట్రైనింగు పాసయిన ప్రసూనకు ఆ వూళ్ళోనే ఒక బళ్ళో (ట్రైన్డు) టీచరుగా ఉద్యోగం దొరికింది. స్కూలుటీచరు వేషంలో కూతురు ఎలా వుంటుందో, ఊహించసాగింది రత్నం. కాళ్ళకు చెప్పులూ, చేతిలో చిన్నగొడుగూ, మొహాన్ని పౌడరుతో నీట్‌గా ఇస్త్రీ చీరవంటిని రెపరెప లాడుతూంటే అందంగా, నయ్యాంగా, ఠీవిగా నడిచివెళ్ళి పాఠాలు చెప్పేకూతుర్ని తల్చుకుని, రత్నం మనస్సు ఆనందంతో ఉక్కిరిబిక్కిరి అయింది. చదువుకునే పిల్లలంతా, 'టీచరుగారూ!' అని పిలుస్తారు. తనేమని పిలవాలి? 'ఒసే, అమ్మాయి!' అని తను పిలిస్తే ఎవరైనా వింటే బాగుంటుందా?...అలా ఎన్నో ఊహలు రత్నం బుర్రలో తిరగసాగాయి.

ప్రసూన ఉద్యోగంలో చేరి నాలుగు రోజులు గడిచాయో లేదో, ఒకనాటి సాయంకాలం రత్నం భర్త సోమయ్య చేతిలో చిన్న సంచితో తన ఇంటిముందు దిగాడు. అతనికి నలభై ఏళ్ళుంటాయి. నల్లగా పీలాగా వుంటాడు. పంచే, లాల్చీ, బాగా మాసిపోయి వున్నాయి. గడ్డం బాగా పెరిగింది. భర్తనుచూసి రత్నం భయపడింది; యాంత్రికంగా కాళ్ళు కడుక్కోవేందుకు నీళ్ళిచ్చింది. మనసులో, చెప్పలేని బాధ కలిగింది. ఇద్దరూ కొద్దిసేపు మాట్లాడలేదు. సోమయ్య, ముందు కొంచెం సంకోచించి, తరువాత, 'నీదగ్గరేమైనా డబ్బులుంటే ఇవ్వు' అని అడిగాడు. రత్నం, తనదగ్గర ముప్పావలా వుంటే తీసి మంచంమీద పెట్టింది. అవి తీసుకుని జేబులో వేసుకున్నాడు.

'ఇప్పుడే అలా వెళ్ళొస్తా' అని బయటికి వెళ్ళిపోయాడు. అతను బయటికి వెళ్ళాక రత్నానికి, 'అమ్మయ్యా.' అనిపించింది. వంటింటి గోడ కానుకుంటూ చతికిలపడింది. పద్దెనిమిదేళ్ల తరువాత మళ్ళీ భర్త తన జీవితంలో తటస్థపడడం, ఆమెలో అనేకరకాల భయాల్ని రేకెత్తించింది.

'అదేమిటే అమ్మా! వంట్లో బాగులేదా?' అని ప్రసూన అడిగేసరికి తెల్లబోయింది రత్నం. కూతురు రావడం తనకి తెలియనే తెలియదు.

'ఏంలేదమ్మా'. అని లేచింది రత్నం. ప్రసూనకు మాత్రం తల్లి ఏదో బాధ పడ్తోందని తెలిసింది. కారణమేమిటా? అని ఆలోచించింది.

'మనింట్లోంచి ఇప్పుడు బయటికెళ్ళింది ఎవరు?' అని ప్రసూన సూటిగా అడిగేసరికి రత్నానికి గుండెల్లోంచి కుదుపు వచ్చినట్లయింది.

'మీ నాన్నగారమ్మా' అంది, రత్నం.

'నాన్నగారా!' అని ఆశ్చర్యపోయి, వెంటనే తల్లిబాధకు కారణం ఊహించుకుంది. అతను ఎందుకొచ్చినట్లు? అని యిద్దరూ చర్చించుకున్నారు. కాని కారణం వాళ్ళకు తేలలేదు. కూతురు కూడా తన బాధలో పాలుపంచుకున్నాక రత్నం హృదయం తేలికిచ్చింది.

రాత్రి తొమ్మిదిగంటలకు వీధి తలుపు దగ్గర 'దబ్బు' మని చప్పుడైతే రత్నం తలుపు తీసింది. సోమయ్య వంటిమీద స్పృహ లేకుండా పడివున్నాడు. గప్పుమని సారావాసన అతనివద్దనుంచి వస్తోంది. క్రింద దొర్లుతున్నాడు. తల్లీ కూతురూ అతనిని సాయంపట్టి ఇంటిలోపలికి తెచ్చారు. లోపల మంచంమీద పడుకోబెట్టారు. సారా కంపుకు ప్రసూన కడుపులో తిప్పసాగింది. రత్నం వంటింట్లోకెళ్ళి ఏడ్చింది. రాత్రి తెల్లవార్లూ తల్లీ కూతుళ్ళిద్దరూ నిద్రపోలేదు.

మర్నాడు ప్రొద్దున్న మామూలుగా లేచిన సోమయ్య, తను ఇక శాశ్వతంగా ఇక్కడే వుండే వుద్దేశంతో వచ్చానన్నట్లు స్పష్టం చేశాడు. అది విన్న రత్నం నెత్తిమీద పిడుగు పడ్డట్లయింది. ఇన్నేళ్ళుగా తనను వదిలిపెట్టిన భర్త, ఇప్పుడు తనను కావాలని రావడం ఆమెకు ఎంతమాత్రం సంతోషం కలిగించకపోగా, కూతురి జీవితం గురించి తను కట్టుకున్న ఆశాభవనాలన్నీ కూలిపోతాయేమోనని భయం పట్టుకుంది. ప్రసూన త బాధ గ్రహించింది.

సోమయ్య రోజూ సాయంకాలం తాగి వస్తూనే వున్నాడు. తల్లీ కూతుళ్ళిద్దరూ యమయాతన అనుభవిస్తున్నారు. వారం రోజులయ్యేసరికి వారి సహనానికి అంతం కన్పించింది. ఆరోజు ప్రొద్దున్నే తండ్రికి కాఫీ ఇచ్చి ప్రసూన, 'నాన్నగారూ, మీరు మమ్మల్ని క్షమించి, మా మానాన్ని వదిలిపెట్టండి. నా చిన్నతనం నుండి మా బ్రతుకేదో మేము బ్రతుకుతున్నాం. ఇన్నాళ్ళుగా మేము పడిన కష్టాలు మమ్మల్నొక రకమైన జీవితానికి అలవాటు పడేటట్లు చేశాయి. మీరు మా జీవితాల్లో ప్రవేశించకుండా వుంటేనే బాగుంటుంది. మీకు మామీద ఏమాత్రం అభిమానం వున్నా మమ్మల్ని మరిచిపొండి' అని వణికే కంఠంతో చెప్పి, ఇక అక్కడ నిలవలేక స్కూలుకు వెళ్ళిపోయింది.

కూతురు మాటలు విని సోమయ్య ముందర ఆశ్చర్యపోయాడు. కాని కొద్ది నిముషాలు ఆలోచించాక ఆ మాటలలోని బాధ అర్థమైంది. ఒకనాడు తను తన భార్యని ఇంట్లోంచి పొమ్మన్నాడు. కాని ఈనాడు, తన భార్యా, తన కూతురూ, తనని పొమ్మంటున్నారు. వెంటనే భార్యమీద ఛర్రుమని కోపంవచ్చింది. దాన్ని పాతెయ్యాలి అనుకుని వంటింటి గుమ్మం దగ్గరికి వెళ్ళాడు. భార్య వంటింట్లో లేదు. పనికి వెళ్ళింది.

ఆలోచించిన కొద్దీ కూతురి మాటలు అతని మీద పని చెయ్యసాగాయి. తనొక వ్యర్థజీవి. తిరుగుబోతు, తాగుబోతు తను చేసిన పనులకు తను ఏనాడూ సిగ్గుపడలేదు. కాని, కన్నకూతురు, వాటివలన తన ఏవగింపుకుంటోంది. దాని తల్లి దాని మనసు తనమీద విరిచేసింది. వాళ్లకూ తనకూ ఏనాడో తీరిపోయింది. కాని ఎందుచేతో, కూతురిమీద మమకారం మనసులో విచ్చిపోయి, తన విక్కడికి రప్పించింది.

చుట్టుప్రక్కలవాళ్లు తన గురించి రహస్యంగా చెవులు కొరుక్కోవడం కూడా అతను గమనించాడు. 'మమ్మల్నిలా బ్రతుకనివ్వండి, మీ పాపపంకిలజీవితంతో ముడిపెట్టి మమ్మల్ని మీ దురలవాట్లవే ఉచ్చులో బిగించకండి' అని కూతురు అర్థించడం సబబే. తన నీడకూడ ఆ యింటిమీద పడకూడదు. ఒక్క భార్య కోసమైతే తను లెక్కచేసేవాడువాదు కాని ఆ అమాయకురాలైన తన బిడ్డకోసం...!

సంచితోసహా సోమయ్య మాయమైన రెండు రోజులకు తల్లీ కూతు ళ్లిద్దరూ మనశ్శాంతితో నిట్టూర్పు విడిచారు.

సోమయ్యది చాలా విచిత్రమైన జీవితం.


# కడుపుతీపి

అందులోని విచిత్రత అతని జీవితంలో మాత్రమే లేదు, ఆ జీవితాన్నతనికి ఇచ్చిన వ్యక్తిలో వుంది. సోమయ్య ధనవంతులబిడ్డ. అతను పుట్టిన ఏడాదికి తండ్రి చనిపోయాడు. అప్పుడు అతని ఆస్తి డెబ్బయి ఎకరాలూ, రాజమండ్రీలో నాలుగు మేడలూ, సుమారు లక్షరూపాయల క్యాష్ వున్నాయి. తల్లి దుర్గమ్మకి సోమయ్య ఒక్కడే అవటంవలన ఆ కొడుకుని అపురూపంగా పెంచింది.

దాని ఫలితంగా సోమయ్య స్కూల్ ఫైనల్‌తో చదువు ఎదిలేసి, డబ్బు విచ్చలవిడిగా ఖర్చుపెట్టూ దురలవాట్లకు లోనయాడు. సోమయ్యకు భోగంపిల్లలంటే తగనిమోజు. అతని మోజు గమనించి వాళ్లు అతనిచేత బాగా ఖర్చు చేయించేవారు. అడపకు నాలుగైదువేలు తీసుకుని, ప్రియురాలితో మద్రాసు మెయిలెక్కేవాడు. మద్రాసులో హోటళ్లూ, సినిమాలూ, టాక్సీలూ, వినోదాలూతో, నెలరోజులు హాయిగా గడిపి వచ్చేవారు! అంతే! అలా అడపాదడపా కాంపులు వేస్తూనే వుండేవారు. మొదట మెరకవీధిలో చంద్రముఖి అంటే పడిచచ్చేటంత మోజుగా వుండేవాడు; తరువాత ఇసుకవీధిలో హేమలతమీద రెండేళ్లు మదుపుపెట్టాడు, మరో నాలుగేళ్లు నాటకాలలో వేషాలేసే గీతాకుమారితో ప్రేమకలాపాలు జరిపాడు, తరువాత విజయశ్రీని సినిమాల్లో జేర్పించడానికి రెండేళ్లు మద్రాసులో కాపురం పెట్టాడు. అతనికి పాతికేళ్లు వచ్చేసరికి చరాస్తి అంతా కళావంతుల సమారాధనలో సమాప్తమైపోయింది.

ఈ విషయాలు దుర్గమ్మకి తెలియక కాదు ఊరుకున్నది; ఆమాటకొస్తే దుర్గమ్మంటే ఆ వీధికాదు. ఆపేటంతా హడలుతారని ప్రతీతి. అంతగయ్యాళి! ఆవిడ నల్లగా, పొడుగ్గా, జబర్దస్తీగా వుంటుంది విశాలమైనమొహం. పొడుగాటి జుట్టూ, ముదురు ఎరుపురంగు చీరతో ఆమె విగ్రహం అపరకాళిలా వుంటుంది. ఆవిడ ఎవర్నీ లెక్కచెయ్యదు. ఎవరో ఒకరిద్దరు ఆడవాళ్లు ఆవిడతో, 'దుర్గమ్మొదినా నీ కొడుకు సానులవెంట తిరుగుతున్నాడట' అన్నారు. దానికావిడ రక్కున 'ఏం తిరిగితే? వాడు మగాడు కాబట్టి తిరుగుతాడు. నీకేం? నీదేమన్నా తరిగిందా? ఒరిగిందా?' అని జవాబిచ్చేది. అట్టే మాట్లాడితే నోటి కొచ్చినట్లు తిట్టేది. ఆవిడ నోటికి అంతా జడిసేవారు.

లోకాన్నంతటినీ లెక్కచెయ్యని వ్యక్తి, కొడుకు విషయంలో మాత్రం భిన్నంగా ప్రవర్తించేది డబ్బు విపరీతంగా ఖర్చుపెట్టేస్తున్నాడని తెలిసి వుండి కూడా కొడుకుని ఏమి అనేదికాదు తన కొడుకు మనసు బాధపడకూడదు అందుకు ఎంత ఖర్చయినా సరే. తన ఆస్తికన్నా, డబ్బుకన్నా, తన మంచి చెడ్డలకన్నా అన్నిటికన్నా కూడా కొడుకు సుఖం ముఖ్యం. అనోటా, ఆనోటావింటూ, తను ప్రత్యక్షంగా కొడుకు ప్రవర్తన చూస్తూ, కొడుకుకి పెళ్లిచెయ్యడం అవసరం అనుకుంది. మరుక్షణంలో సంబంధాలు చూడ నారంభించింది. రత్నం తండ్రి పేదవాడైనా, పిల్ల బుద్ధిమంతురాలని, అంతకన్నా మంచి సంబంధాలురాక, రత్నాన్నిచ్చి తనకొడుకు వివాహం జరిపించింది.



# కడుపు తీపి

పెళ్ళయిన తరువాత సోమయ్యలో క్షణమాత్రమైనా మార్పురాలేదు సరికదా తను ఇష్టంవచ్చినట్టు తిరగడానికి పెళ్ళాం ఒక ప్రతిబంధకంగా తోచింది. రాత్రంతా తను ఎక్కడ గడిపివచ్చినా దుర్గమ్మ అడిగేదికాదు. కాని రత్నం అలాకాక, ఏడ్చి అతన్ని పనులు మానమని, బ్రతిమాలి, పోరి గోలపెట్టేది. కూతురు పుట్టాక ఆగోల మరింత ఎక్కువైంది. దాని ఫలితమే రత్నం ఆ ఇంట్లోంచి బయటికి వెళ్ళగొట్టబడడం. భార్యను వదిలేసాక సోమయ్య మరీ విచ్చలవిడిగా తిరగ నారంభించాడు. దుర్గమ్మకు కొంత దిగులారంభమైంది అది చూసి.

సంపాదించకపోతే మానే ఆస్తినంతా ఖర్చుపెట్టేస్తే ఎలాగా? అని ఆలోచించసాగింది. లోకులుచెప్పిన మాటల్లో కొంత సత్యం వుందని గ్రహించింది. కొడుకు చెడిపోతున్నాడు, డబ్బు ఖర్చు విషయంలో తను గట్టి శ్రద్ధవహించాలి స్థిరాస్తి అంతా దుర్గమ్మ పేరవుంది అందువల్ల తల్లి ఇస్తేనే కాని సోమయ్యచేతికి డబ్బురాదు దుర్గమ్మ పిడికిలి బిగించింది

తల్లి, డబ్బు విషయంలో పట్టుబట్టిందని తెలియగానే సోమయ్యకు గాభరా వేసింది. అర్జెంటుగా తనకు బోలెడు ఖర్చులున్నాయి. హేమలతా, నాగమణీ మొదలైన నటీమణులతో ఒక నాటకం కంపెనీ పెట్టాడు. ఊరూరా తిరిగి నాటకాలు వేయించడానికి కనీసం అయిదువేలన్నా కావాలి. తల్లినడిగితే ఇవ్వనని ఖచ్చితంగా చెప్పేసింది. ఒకరోజు రోజల్లా సోమయ్య మతిలేనివాడిలా తిరిగాడు. అతని వాలకం చూసి స్నేహితులు బెంగపెట్టుకున్నారు.


ఆ సాయంకాలం హడావుడిగా ఇద్దరు వ్యక్తులు దుర్గమ్మదగ్గరకు పరిగెత్తుకు వచ్చారు; సోమయ్య గోదావరిలో మునిగిపోయాడన్నారు. దుర్గమ్మ గుండెలు జారిపోయాయి. గోదావరి ఒడ్డుకు పరిగెత్తింది. ఆ వార్త విన్న జనం అంతా, ఎక్కడ మునిగాడో, ఎలా మునిగాడో కూడా తెలుసుకోకుండా గోదావరి ఒడ్డుకు పరిగెట్టారు. అక్కడ బోలెడంతమంది జనం పోగయ్యారు. దుర్గమ్మ ఏడవసాగింది. దేముళ్ళందరికీ తన కొడుకుని బ్రతికించమని మొక్కుకుంది, జనం రక రకాలుగా మాట్లాడసాగారు. తల్లి డబ్బివ్వలేదని కోపం కొద్దీ, గోదావరిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడన్నారు కొందరు. పొరపాటున కాలుజారి పడ్డాడేమోనన్నారు మరికొందరు. దుర్గమ్మను ఓదార్చడానికి కొందరు ఆమె చుట్టూ చేరారు. ఈతగాళ్ళు గోదావరి అంతా ఈదసాగారు, మునిగిపోయిన సోమయ్య కోసం. తన కొడుకు గనక దొరక్కపోతే, తనూ గోదావరిలో దూకుతానంది. దుర్గమ్మ.

ఇంతలో నలుగురు వ్యక్తులు పరిగెత్తుకు వచ్చి సోమయ్య దొరికాడన్నారు. ఎక్కడో రెండు మైళ్ళ అవతల, గోదావరి ఒడ్డు దగ్గర ఇసుకలో అతని శరీరం పడివుంటే వాళ్ళు చూసారుట. స్పృహ లేకుండా పడి వున్నాడట. అంటే ఇక్కడ మునిగినవాడు అక్కడ తేలాడన్న మాట. వాళ్ళు అతనికి ప్రథమ చికిత్స చేసి, ఇంటికి చేర్చారుట. దుర్గమ్మ వెంటనే ఇంటికి పరిగెట్టింది. కొడుకుని చూసి సంతోషంతో పొంగిపోయింది. తడిగుడ్డలూ, తడితలా తప్ప, నదిలో మునిగిన వాడి లక్షణాలేమీ కన్పించక పోయినా, చాలా మంది జనం ఆ రోజు సోమయ్య చచ్చి బ్రతికాడనే నమ్మారు.

మర్నాడు సోమయ్య ఎకరం పొలం అమ్మేసి నాటకం కంపెనీ ఖర్చుల కోసం అయిదువేలూ తీసుకు రైలెక్కాడు. అప్పటి నుండి దుర్గమ్మ, కొడుకు డబ్బడిగితే లేదనడం మానేసింది. తను గనుక డబ్బివ్వనంటే కొడుకు ఏమి అఘాయిత్యం చేస్తాడోనని భయంతో వాడికి తన ఆస్తంతా అప్పగించేసింది.

ఆస్తంతా ఖర్చయ్యే దాకా సోమయ్యకు తాగుడు అంతగా అలవాటు కాలేదు. కాని ఆఖరిరోజుల్లో డబ్బు కంటపడడం కష్టమౌతూండేసరికి, అప్పుడప్పుడు ఒక పెగ్గు వేసేదల్లా, రోజూ అలవాటుగా మారింది. తను డబ్బుకోసం పడే చికాకులు మర్చిపోవడానికి అదొక మార్గంలా కన్పించేది.

కొడుకు అంతలా దిగజారి పోతూంటే, దుర్గమ్మ చూస్తూ వూరుకుంటోందేమా? నని అంతా ఆశ్చర్యపోయారు. కొడుకు మీద మమకారం కొద్దీ అంతలా కొడుకు పనులను హర్షించడం మంచిది



కాదని అంతా అనుకున్నారు.

జీవితం ఒక కొండలాటిదైతే కొందరు క్రిందనుంచి పైకి వెళ్తూంటారు; మరి కొందరు పైనుంచి క్రిందకు వస్తూంటారు, జీవన యాత్రలో.

రత్నం తన కూతురి మీద ప్రేమ కొద్దీ, కూతుర్ని చదివించి నలుగురిలోనూ గౌరవంగా బ్రతికేటట్లు చెయ్యాలని, తను కడుపునిండా తిండైనా తినకుండా, రాత్రింబగుళ్ళు చాకిరీచేసి కూతుర్ని పెంచింది. దుర్గమ్మ తన కొడుకు మీద అనురాగం కొద్దీ, అతను ఎలా తిరిగినా, ఏం చేసినా, అప్పంతా తగులబెట్టేసినా ఊరుకుంది. ఆమె కది తృప్తి నిచ్చింది.


పరిస్థితులు ఎంతగా దిగజారాయంటే, సోమయ్యా, దుర్గమ్మా, రాజమండ్రీలోనే, ఒక చిన్న గుడిసెలో బ్రతుకవలసిన రోజులొచ్చాయి. అయినా దుర్గమ్మ కొడుకుని నిందించలేదు కొడుకుతోటి పాటే తనూ అష్టకష్టాలూ పడసాగింది అక్కడితో ఆగిపోలేదు దుర్గమ్మ ప్రేమ! కొడుకుకి సారాతాగడం అలవాటని, అనవసరంగా తప్పతాగి పడిపోవడం ఎందుకని, తనింటికే సారా తెప్పించేది. ఒక్క సారాతోనే తృప్తిపడడని, తనకి తెలిసిన వారింట్లోంచి, మాంసం కూర కూడా వండించి తెప్పించేది. దుర్గమ్మ పుట్టటం పూర్తి శాఖాహారుల ఇంట్లో. ఏనాడూ ఆమె మాంసం వాసనైనా ఎరుగదు అయినా, ఆమె తన కొడుకు కోసం ఎల్లమ్మ ఇంట్లో మాంసం కూర వండించి తీసి కెళ్తూంటే, చూసినవాళ్ళు తల్లిప్రేమ అంటే ఇలా వుంటుంది కాబోలని ముక్కు మీద వేలేసుకున్నారు.

సృష్టిలో మాతృప్రేమను మించినదేదీ లేదు. అది తన జీవరాసులకు భగవంతు డిచ్చిన అమూల్య ప్రసాదం. జగత్తంతా అశాశ్వతం కావచ్చు కాని, ఆ జగత్తులోని సౌందర్యమంతా నిబిడీకృతమైన మాతృప్రేమ మాత్రం ఒక శాశ్వత సత్యం!

తన కూతురి కోసం ఎన్నికష్టాలనైనా భరించి తన సుఖాల్ని విడనాడు కున్న రత్నం హృదయంలో ఏ మాతృప్రేమ నిండి వుందో, దుర్గమ్మ గుండెల్లో కూడా అదే మాతృప్రేమ గూడుకట్టుకుని వుంది. కడుపు తీపి కొన్ని సమ




ముత్యాలవంటి
తెల్లని పలువరస...
సులభమైన డెంటానిక్
పద్ధతి ద్వారా మీరు
అందమైన తెల్లని దంతములను, ఆరోగ్య
కరమైన చిగుళ్ళను
పొందగలరు.
సాదా, మరియు
క్లోరోఫిల్ తో లభించును.




బెంగాల్ కెమికల్స్,
డెంటానిక్
ఆంటిసెప్టిక్ టూత్ పౌడర్
కలకత్తా * బొంబాయి * కాన్పూర్ * ఢిల్లీ



ఓం! తత్! సత్!



సుఖ జీవిత సేవ
"సిద్ధవైద్యమహిమ"
సిద్ధుల పోటీలేని కీర్తికి ఒక తార్కాణము
కే. టి. కృష్ణమూర్తి ఆచ్చారి గారి
'మేల్ మాయిల్ మందు'
(Regd)
దీర్ఘకాల చర్మరోగములకు చక్కని నివారిణి

నల్లరంగు, ఎర్రరంగు పొడలు, దద్దులు, పొట్లు, గజ్జి (చర్మసంబంధము) పొడలు గల చోట్లలో తిమ్మురు, సూదితో పొడిచినప్పుడు నొప్పి లేకుండుట, నిప్పుపడి బొబ్బలు గలిగినా తెలియకుండుట, మురికినీరు సర్వ అవయవములందు వ్యాపించి, రక్తముతో కలిసి మత్తు కలుగజేయుట, (నరముల సంబంధము) చేతి వేళ్ళు ముడుచుకొనుట, బొబ్బలు లేచుట, ముక్కు బంధనములు, పాదములందు నల్లపు పుండ్లు ఏర్పడుట, కాలుచేతులు వేళ్ళు తగ్గుట, ముక్కు సొట్టపడుట చూచుటకు విసుగు పుట్టించు రణములు (అస్థి సంబంధము) వీటికి చక్కని నివారిణి

1 మండలం (40 రోజులు) నూనె, లేహ్యము రు. 11/- తపాల ఖర్చు రు. 2.50
8 ఔన్సుల శ్రీ పరమాత్మ తైలం రు 5/- తపాల ఖర్చు రు. 2/-
సిద్ధ డాక్టర్
కే. టి. కృష్ణమూర్తి ఆచ్చారి & సన్సు
5/22, మేల్ మాయిల్ P.O. (N A Dt)

**టెరిలిన్ వస్త్రములు**



టెరిలిన్ పాంటు మరియు షర్టు వస్త్రములు (1.25 & 2.25 మీ.) రెండున్ను క్లియరెన్సు ధర రు. 28 50 లకే అమ్మబడును. V·P·P ఛార్జీలు రు.2.50అదనం

**ARVIND AGENCIES (APW-40).**
P. O. Box 1408, Delhi-6

**పుస్తకములు**


5 పుస్తకముల పెట్టె రు. 5–50.

(1) కొక్కోకశాస్త్రం (2) సుహాగ్రాత్ (3) చుంబన పద్ధతులు, (4) 84 ఆసనములు, (5) రహస్యఫోటో ఆల్బం. ఒక్కొక్క పుస్తకం రు. 2/–. పోస్టేజి, ప్యాకింగ్ అదనం. ఇంగ్లీషులో వ్రాయండి.

SULEKHA TRADERS,
(WAT-7) Beat No. 13 Aligarh.

**రు. 20 కి గడియారం పొందండి**

మాచే కొత్తగా కనిపెట్టబడిన స్కీము ద్వారా రు. 147 విలువగల మా రోమర్ పాపులర్ వాచీని రు. 20 లకే పొందండి నేడే మీ ఆర్డరు పంపండి.



Romer Agencies, (AP 15)
Box 1441, DELHI-6.


## రచయితలకు మనవి

మా కార్యాలయం చేరే ప్రతిరచనతోనూ దానిరచయితగాని, రచయిత్రిగాని అది తమ స్వంతరచనేననీ, దేనికీ అనుకరణ కాదనీ హామీ వ్రాసి పంపాలి. ఇటువంటి హామీలేని రచనలను ప్రచురణకి స్వీకరించ లేము.

సంపాదకుడు
ఆంధ్రసచిత్రవారపత్రిక

# కడుపుతీపి

యాల్లో త్యాగం, సహసం, నిస్వార్థం అనే ఉన్నతపథంలో రత్నంలాటి వ్యక్తుల్ని నడిపించి సత్ఫలితాలకు దారితీస్తే, అదే కడుపుతీపి, మొండి తనం, గయ్యాళి తనం కల దుర్గమ్మలాంటి వ్యక్తులలో, తన కొడుకు పూర్తిగా అథఃపతనమై పోయి, ఆస్తంతా పోగొట్టుకున్న వాడికి తాగడానికి సారా, తినడానికి మాంసం కూడా తెచ్చియిచ్చి, అతని సుఖాన్ని కోరి నీచాతి నీచమైన పనులు చెయ్యడానికి సిద్ధపడేట్లు చేసింది. ఇద్దరి ప్రేమనూ రెండు రకాలైన ప్రేమలుగా భావించి, ఇందులో ఏది గొప్పది? అని ప్రశ్నించుకున్న వారు కూడా వున్నారు. కాని రెంటిలోనూ మాతృప్రేమ ఉజ్వల జ్యోతిలా ప్రకాశిస్తోందని నిస్సంకోచంగా చెప్పకున్నారు.

కొడుకు ఏది కోరినా తీసుకొచ్చి ఇవ్వాలని దుర్గమ్మ అభిమతం. విపరీతమైన తాగుడు, గుండెజబ్బుకు దారి తీసింది, సోమయ్య శరీరంలో.

*   *   *

ఆ చిన్న గుడిసెలో సోమయ్య వంటి మీద స్పృహ లేకుండా, జ్వరంతో, మంచం మీదపడి వున్నాడు. సాయంకాలం నాలుగు గంటలైంది. ఆ ప్రాంతంలో అంతా కూలినాలి చేసుకునే జనం యొక్క పాకలే ఎక్కువగా వున్నాయి. శీతాకాలపు ఎండ అప్పుడే తన ప్రభావం బాగా తగ్గించేసుకున్నా, అక్కడక్కడ గుడిసెల మీద మెరుస్తోంది.

దుర్గమ్మ అనుక్షణం తలుపు వద్దకు వచ్చి, వీధిలోకి చూసి వెళ్తోంది.

ఒక రిక్షా వచ్చి ఆపాక దగ్గర ఆగింది. అందులోంచి పాతికేళ్ల యువతి దిగింది. ఆమె వేషం చూసిన వాళ్లు వెంటనే ఆమె ఏ తరహాదో గ్రహిస్తారు. మోతాదుకు మించిన మేకప్పూ, ఉల్లిపొరలాంటి చీరా, రెండు జడలూ, చెవులకు రింగులూ, కాళ్లకి చెప్పులతోనే కాక, హావభావాల్లో అటువంటి వ్యక్తుల్నిట్టే పట్టెయ్యచ్చు: ఆ అమ్మాయిని చూసి దుర్గమ్మ 'రా తల్లీ!' అని ఆహ్వానించింది. ఆ అమ్మాయి, బెట్టుగా, లోపలికి వచ్చింది, పాకనసహ్యించుకుంటూనే. రిక్షా చుట్టూ కొందరు పిల్లలు మూగారు, బెల్లం మీద ఈగల్లా.

గుడిసె దగ్గరకు కూడా, 'ఎవరొచ్చారా?' అని ప్రక్క గుడిసెలలోని ఆడవాళ్లు చూడటానికి వచ్చారు.

నాలుగైదు రోజుల్నుంచి సోమయ్య, 'బాలా!' అని కలవరిస్తున్నాడు. సోమయ్య పరిస్థితి చాలా ప్రమాదకరంగా వుంది. దుర్గమ్మకి,కొడుకు ఏ వేశ్యమీదో భ్రమతో అలా కలవరిస్తున్నాడని తోచింది. సోమయ్య స్నేహితుల్ని కనుక్కుంది 'బాలామణి' అనే ఒక వేశ్య అంటే సోమయ్యకి చాలా మోజుగా వుండేదట. దుర్గమ్మ సరాసరి దాని ఇంటికి వెళ్లి, ఎలాగైనా ఒకసారి తమ యింటికి రావాలని పట్టుబట్టింది. బాలామణి ముందు ఒప్పుకోలేదు. దుర్గమ్మ ఎంతో బ్రతిమాలగా. కొంత డబ్బిస్తానని ఆశపెట్టగా, ఒక గంటసేపు రోగి దగ్గర కూర్చోడానికి ఒప్పుకుంది.

మంచం దగ్గర ఒక ఎత్తు స్టూలువేసి దానిమీద బాలామణిని కూర్చోమంది దుర్గమ్మ. రోగిని చూడగానే ఆమెకు కొంత చీదరకల్గినా, ఒక గంట ఎలాగో గడపడం ముఖ్యమని, ముళ్లమీద కూచున్నట్లు కూచుంది.

'నీచేత్తో కాస్త ఈ మందు ఇయ్యమ్మా.' అని మందు గ్లాసు బాలామణి చేతి కిచ్చింది. ఆ పిల్ల సంకోచిస్తూంటే, వెనక్కి తిరిగి, గుమ్మం దగ్గర నిల్చున్న వాళ్లని పొమ్మని ఒక కసురు కసిరింది. వాళ్లు దూరంగా పోయారుగాని వాళ్ల దృష్టంతా బాలామణి మీదే వుంది.

కొడుకు ఒక్కసారి బాలామణిని చూసేటట్లు చెయ్యాలని దుర్గమ్మ అనేక విధాల ప్రయత్నించింది. 'చూడు నాయనా! ఇదిగో బాల వచ్చింది. మందిస్తోంది తీసుకో!' అని, 'నువ్వు కలవరించావే ఆ బాలే వచ్చిందిరా. చూడు బాబూ!' అని కొద్దిసేపు ప్రయత్నించాక సోమయ్య మెల్లిగా కళ్లు తెరిచాడు.

ఎదురుగా కన్పించిన బాలామణిని చూడగానే అతను తృళ్లిపడ్డట్లయ్యాడు. కొడుకు మొహంలోని అసహ్యం, విరాకూ చూసి, దుర్గమ్మకి మనసు ఎటూ పాలుపోలేదు. 'కొంచెం ఆ మందు గ్లాసు నోటి దగ్గర పెట్టు.' అంది బాలామణిని.

యాంత్రికంగా బాలామణి, సోమయ్య నోటి వద్దకు తెస్తూంటే, సోమయ్య, అంత రోగంలోనూ, బలమంతా కూడ గట్టుకుని, 'ఫో!' అన్నాడు. అతని శరీర మంతా కదిలింది. మందు బాలామణి చీర మీద వలికింది.

'ఛీ! ఛీ!' అంటూ తన చీర దులుపుకుంది, బాలామణి.

మరొక అరగంట దుర్గమ్మ తంటాలు పడింది. కాని, సోమయ్య బాలామణి వంక చూడకపోగా, ఆమె దగ్గరికి వచ్చినప్పుడల్లా కోపం, చిరాకూ చూపించేవాడు. చివరకు బాలామణి వెళ్లిపోయింది. దుర్గమ్మ చేసేదేమీ లేక కళ్ల వెంట నీళ్లు కారుస్తూ కొడుకు మంచం దగ్గర కూచుంది.

ఆ రాత్రే సోమయ్య గుండె జబ్బు మరీ ఎక్కువై మరణించాడు.

దుర్గమ్మ రోదన చుట్టూ వున్న జనం వినలేక పోయారు'

సోమయ్య పోయిన మూడోనాటికి, రత్నం, ప్రసూనా కూడా ఏడుస్తూ దుర్గమ్మ వద్దకు వచ్చారు. వాళ్లు వచ్చిన తరువాత దుర్గమ్మకు హఠాత్తుగా ఏదో జ్ఞాపకం వచ్చింది. కొద్దిసేపు ఏడ్పులయ్యాక కోడల్ని అడిగింది.

'అబ్బాయి ప్రసూనను చిన్నప్పుడు ఏదో ముద్దుపేరుతో పిల్చేవాడు కదూ?'

'అవును. 'బాలా!' అని పిల్చేవారు. దాని పూర్తిపేరు బాలప్రసూనాంబ అని పెట్టుకున్నాం.' అంది రత్నం దిగులుగా. దుర్గమ్మకు బాలామణిని చూసినప్పుడు కొడుకు మొహంలో కన్పించిన విరాళ గుర్తు కొచ్చింది.

దుర్గమ్మ గుండెల్ని ఎవరో పిండి వట్లయింది. ●

**అభియోగాలలో వింతలు:**

# సీమకుందేలు బయటపెట్టిన వ్యభిచార నేరం

ఒక బాలుడికి పెంపుడు కుందేలొకటి ఉన్నది. అది సీమకుందేలు. పేరు సైమన్ అని తండ్రికి చెప్పాడు. ఆ మాట విని ఎగిరి గంతేశాడు తండ్రి. ఆ ఆసామీ భార్యకు అనుమానం కలిగినది. దర్యాప్తు ప్రారంభించినదని న్యాయమూర్తి ఫాక్స్ విడాకుల న్యాయస్థానంలో చెప్పారు.

ఈ విడాకుల దరఖాస్తు పెట్టిన శ్రీమతి పాట్రీషియాసులేవన్ వయస్సు 25 సంవత్సరాలు. సీమ కుందేలు పేరు సైమన్ అని కొడుకు చెపితే భర్త ఎగిరి గంతు వేయడం వింతగా తోచినది ఆమెకు.

'మరి ఇది ఆడవాళ్ల ప్రత్యేక వూహాశక్తియేమో తెలియదు. తన భర్తకు సైమన్ అనే రెండో కొడుకు ఉన్నాడని ఈ యిల్లాలు వూహించినది.' అన్నారు న్యాయమూర్తి.

భర్త ఆస్ట్రేలియాకు వెళ్లిన రోజులలో ఈ యిల్లాలు సోమర్‌సెట్ హౌస్‌కు వెళ్లి జననాల నమోదు పత్రాలను తిరగవేసింది. సైమన్ అనే పిల్లవాడి తండ్రిగా తన భర్త సంతకం చేసిన కాగితం దొరకనే దొరికింది.

ఆమె దర్యాప్తు అంతటితో పూర్తి కాలేదు. ఇంకా యింకా ఆరా తీసింది. తన భర్త జోసఫ్ అంతకుముందు కొన్ని సంవత్సరాల కిందట ఒక యువతితో ప్రేమాయణం పొగించినట్లు కని పెట్టింది. ఆ యువతి వయస్సు అప్పుడు 17 సంవత్సరాలు.

ఆ యువతి కొక పిల్లవాడు పుట్టాడు. వాడు తన భర్త కొడుకేనని శ్రీమతి సులేవన్ అంగీకరించినది. న్యాయమూర్తి ఇలా అన్నారు: 'ఈ కథలో రోత పుట్టించే సంగతొకటి ఉన్నది! 18 సంవత్సరాల వయస్సు బాలునికి సంబంధించిన కథ అది. ఈ బాలుడు శ్రీమతి సులేవన్ వెంట ఉన్నాడు.

'ఈ బాలుడికి శ్రీమతి సులేవన్ భర్త లంచమిచ్చాడు. తప్పుడు సాక్ష్యం చెప్పడానికి లంచమిచ్చాడు. అనగా ఈ భర్త ఎట్టి మనిషియో తెలుస్తూనే వున్నది డబ్బయితే తీసుకున్నాడు కాని తప్పుడు సాక్ష్యం చెప్పడానికి ఈ బాలుని అంతరాత్మ అంగీకరించలేదు. ఆ మాటమే చెప్పేశాడు.'

శ్రీమతి సులేవన్‌కు విడాకులను మంజూరు చేసింది న్యాయస్థానం.

—వి. ఎస్. అవధాని ●

